# పాప



పానుగంటి సుగుణావతి

"**అ**మ్మా ! నాన్నగారు వచ్చేరే"

"పాపా ! కృష్ణుడు ఎక్కడ ?"

"పొద్దున్నే భోజనంచేసి వెళ్లాడు నాన్నా ! ఇంకా తిరిగిరాలేదు"

'ఏమండీ ! అబ్బాయిని కాలేజీలో చేర్పించారా ?' వచ్చేప్పుడేమన్నాడండీ ? పాపం వాణ్ణివిడచి యింత వరకూ ఒంటరిగా ఉండలేదు మనం. అసలేవాడు వట్టి వెఱ్ఱివాడు, ఆ హైదరాబాద్ మహా నగరంలో ఎలా చదివి డాక్టరు అవుతాడో ఏమో మరి !"

"ఆఁ ఏముందిలే రాజ్యం అంతా వాడే తెల్చుకోగలడు. ఈ రోజుల్లో పిల్లలకు కొద్దిపాటి స్నేహముంటే చాలు మంచిగా కావి చెడుగా కాని మారడానికి. వాణ్ని సులభంగానే చేర్పించ గలిగాను మెడిసిన్‌లో. అదిగాక మీ మురళీధర్ అక్కడే ఉన్నాడు. అబ్బాయిని కాస్త కనిపెట్టమని మరీమరీ చెప్పివచ్చాను. పాపా! నువ్వు గూడా బాగా చదువు. ఈ పరీక్షల్లో ఫస్టుక్లాస్ వచ్చావంటే నిన్ను తప్పక మెడిసిన్ చదివిస్తా"

"అబ్బబ్బ ! ఎప్పుడూ మీరు అమ్మాయి చదువు గురించే మాట్లాడుతారు. ఆడపిల్ల ఎదిగిపోయిందన్న చింతే లేదు మీకు. నీలకంఠంగారి రెండో అబ్బాయి ఇంజనీరింగు చదువు పూర్తయి మంచిఉద్యోగంలో చేరిపోయాడట ! వాళ్ళతో పెళ్ళి విషయం ప్రస్తావించగూడదూ ? పాప పెళ్ళయిపోతే మనకు ఎంతో భారం తీరిపోతుంది. ఈ రోజుల్లో ఆడపిల్ల పెళ్ళి, అందులోనామంచి సంబంధం కుదరడమంటే మాటలా ?"

"రాముడు, కృష్ణుడు మొగపిల్లలు, వాళ్ళను ఎలాగో చదివిస్తే చాలు. తర్వాత అన్నీ సక్రమంగా జరిగిపోతాయి".

"రాజ్యం! అబ్బాయిలను చదివిస్తే రేపు మనల్ని ఉద్ధరిస్తారని అనుకుంటున్నావా ! అబద్ధం ! ఎవరి దారిన వాడు పోతాడు ! చివరకి మనకు దిక్కుపాపయే !"

"అవేంమాటలండి ! మీరు ఒక్కోసారి మరీ విడ్డూరంగా మాట్లాడుతారు !"

* * *

"ఏరా కిష్టీ పొద్దున్నుంచి ఎక్కడికెళ్ళావురా?"

"ఎక్కడికీ వెళ్ళలేదు. నాన్నా ! పూర్ణవాళ్ళ యింట్లో చదువుకొంటున్నాను."

"విజంగానా. లేక మిత్రబృందంతో ఊళ్ళేగుతున్నావా ?" పరీక్ష లెప్పుడో తెల్సుకున్నావా ?"

"స్ట్రయిక్సు బిపోయింతర్వాత అంటున్నారు."

"మీరూ మీస్ట్రయిక్స్ ! లోకమంతా కెలీయని

ర వెధవలంతా స్ట్రయిక్సు చేయడం మొదలె ారు! వారే కిష్టీ నువ్వు ఆ గుంపులో కన్పిం ావో చంపేస్తాను జాగ్రత్త"

"అసలు నేను వెళ్ళడంలేదు నాన్నా"

"పరీక్షలు కష్టంగా ఉంటే స్ట్రయిక్స్! పరీ ల్లో తప్పితే స్ట్రయిక్స్! ఎవడో ముక్కు మొహం ేని వ్యక్తి స్ట్రయికు చేస్తామంటే చాలు అంతా డీ! ఎందుకు స్కూళ్ళకూ కాలేజీకీ వెళ్తున్నారో సలు విషయం మర్చిపోతారు. విద్యార్థి అంటే ద్యను అర్థించేవాడు. కాని యీరోజు అల్లరులను ర్థించే వాడయ్యాడు! తల్లి దండ్రులు ఉన్న స్తుల్ని అమ్మి కొడుకుల ఉద్ధరణకని డబ్బు గలేస్తుంటే ఈ సుపుత్రులు స్ట్రయికులు ేస్తారు! వంటినిండా గుడ్డలు, కడుపునిండా ాడు, చేతినిండా డబ్బుంటే ఎలా అబ్బుతుంది దువు! బుద్ధి మరోదారి పడ్తుంది. పరిస్థితులను ర్థం చేసుకునేదిలేదు. కారణాలను యోచించేది దు. స్ట్రయిక్సంటూ వెనుకాముందూ చూసక పబ్లిక్ ప్రాపర్టీని ధ్వంసంచేస్తారు. పోస్టాఫీసుల్ని తగల ెడ్తారు. అదే తమింటికి నిప్పంటుకుంటే తెల్సి చ్చే దాకా ఎక్కడికి అంతా అయింతర్వాత ఈ స్ట్రయికులు చేసినవాళ్ళే బాధపడవల్సివస్తుంది ప్పుడు ఆదుకొనే వాడుండడని గ్రహించరు ుదట. కనీసం సానుభూతిగూడా చూపేవాళ్లుండ ని తెలీదు తర్వాత చింతిస్తారు!

"ఏది ఏమైనా క్రిష్టా నువ్వు ఆ గుంపులో న్పించావో ఇక ఈ ఇంట్లో నీకు ప్రవేశ ముండదు"

"ఏంటండీ! వాణ్ణి అలాగ వేధిస్తారు? వాడు ెళ్తాడా ఏమైనానా."

"రాజ్యం! వాడు వెళ్ళినా వెళ్ళకపోయినా ఓ ంట కనిపెడ్తూ ఉండాలి అదుపులో వుంచాల్సి ప్పుడు ఉంచకపోతే ఇకవాడు రౌడీగా తయా వ్వడం ఖాయం."

* * *

రైలు వేగంగా పరుగెత్తుతోంది. కాని రాముకు ఆ వేగం వేగంగా అనిపించడంలేదు. అతని ఆలోచనలు అంతకంటే వేగంగా పరుగెత్తుతున్నవి పల్లెటూరి స్కూలువదలి పట్టణపు కాలేజీలో చేరే సరికి అతనితత్వం పూర్తిగా మారిపోయింది.

పట్టణాలకు పల్లెలకు ఎంత తేడా! పట్టణ వాసుల తీరే వేరు వాళ్ళ వ్యవహారాలే వేరు ఎప్పుడూ ఏదో హడావిడి. అసలు తీరికే లేనట్లు వుంటారు. పక్కింటివాళ్ళెవరో కూడా తెల్సి వుండదు. ఒక యింటివారికి మరో యింటివారికి చంద్రమండల వాసులకు, భూమండల వాసులకు వున్నంత దూరం! తెలిస్తేమట్టుకు ఎంతో ఆప్యాయంగా మాట్లాడుకొంటారు కులమత భేదాల్లేకుండా పేదసాదల తారతమ్యము లేకుండా మసలుకొంటారు. అదే తన ఊళ్ళోనైతే మాల వాళ్ళ యిండ్లు చెరువుగట్టుకు అవతలివైపు ఉండాలంటారు. చాకలివాళ్ళు కాలువగట్టున ఉండాలంటారు. కాస్త తక్కువకులమైతే ఆ వ్యక్తికి గౌరవం లేదు. రారా, పోరా, ఏరా ... యిదే ధోరణి. కాని ఊళ్లోవున్న ప్రతిఒక్కరికి ఇంకొకరితో పరిచయముంటుంది.

కాలేజీలో నిర్మల తనక్లాస్‌మేట్ నిర్మలమూర్తి తనలో గాఢంగా పాతుకుపోయింది. ఒక్క రోజు గూడా నిర్మలని చూడనిది, మాట్లాడనిది రాము ఉండలేడు. పిచ్చెక్కుతుంది. అసలు తను ఇలా అవడానికి కారణం నిర్మల యిచ్చిన చొరవయే! అసలు రాముకు అమ్మాయిలంటేనే పడదు. అంటే ద్వేషిస్తాడని కాదుగాని అతనికి ఒకవిధమైన భయం. వాళ్ళతో ఏంమాట్లాడినా చిక్కే! లోకం కొత్త కొత్త అర్థాలు కల్పిస్తుంది కాని నిర్మలను చూడకుండా వుండలేడు. తను నిర్మలను ప్రేమిస్తున్నాడా? ఏమో! సరిగ్గా తెలీదు. కాని ఏదో విధమైన ఆపేక్ష ఆమెణ్ణి చూడలేకపోతే గుండెల్లో ఎక్కడో ఒక విధమైన ఆవేదన.

రాముకు తాను తప్పకుండా ఫస్టుక్లాసులో పాస వుతానని నమ్మకం వుంది. ఇట్లా చదువు సాగితే చాలు అని తృప్తిపడ్డాడు.

రైలు రాజమండ్రిలో ఆగింది. ఇంకా ఆలోచిస్తూనే ఉన్న రాముకు రైలు కుదుపుచే పరిసరాలు అవగాహన అయినాయి గబ గబా రైలు దిగి యింటివైపు బయలుదేరాడు.

రామును చూస్తూనే రాజ్యలక్ష్మమ్మ వదనం వికసించింది. ఎన్నెన్నో ప్రశ్నల వర్షం కురిపించింది ఆతురతగా. అన్నింటికీ ఒకే సమాధానమన్నట్లు "అన్నీ బాగానే ఉన్నాయమ్మా నువ్వు అంతగా దిగులు పడకు" అని అనేశాడు.

"కిష్టి, పాప కనిపించరేమమ్మా!"

"కిష్టి ఎక్కడో తిరుగుతూ ఉంటాడురా! సాయంత్రం భోజనాల వేళకు మాత్రం వస్తాడు. మీ నాన్నగారికి తెలిస్తే వాడి చర్మం వొల్చేస్తారు. మరి వాడేమో నా మాట వినడు. ఎప్పుడూ తిరుగుళ్ళే! ఈ సంవత్సరం వృధా పోయినట్టే పరీక్షలూ ఏవీ లేవు. ఈ పాటికి యస్ యస్. ఎల్. సి పూర్తిచేయాల్సింది, తొమ్మిదిలో ఏడుస్తున్నాడు. పాప పైపునేర్చుకొంటున్నది దాని పెళ్ళేరా నాకు బెంగ"

"ఏంటేఅమ్మా ఎప్పుడూ పెళ్ళిపెళ్ళి అంటావు. దాన్ని చదువనీయి"

"ఏమో నాయనా! మీ నాన్నగారిదీ మీదీ ఒకే మాట. అంతా మీ యిష్టం."

* * *

రాము తిరిగి కాలేజీకి వెళ్తున్నప్పుడు తండ్రి చేతిలో డబ్బులేక కొంత పొలం అమ్మియిచ్చాడు.

* * *

"రాజ్యం! విన్నావా నీ సుపుత్రుణ్ని నిన్న కటకటాల్లో పెట్టారట!"

"ఏమిటండీ మీరనేది? కృష్ణుడిని పోలీసులు పట్టుకొన్నారా? వాడు రాత్రి ఇంట్లో ఉన్నాడుగా!"

"ఇంకా ఎందుకు దాస్తావు? వాడిని అలా వెనుకేసుకువచ్చే యింతదాకా తెచ్చావు. ఇవ్వాళ జైల్లో వేసి తంతున్నారు వాడిని. మొదటనే వాణ్ని అదుపులో పెడితే ఇంతదాకా వచ్చేదా? ఏదీ? వాడి ఘనకార్యాలు నాకు తెలియనిస్తేగా నువ్వు! ఇక వాడి ఖర్మ అంతే."

"మీరలా వాణ్ణి అంటూ కూర్చుంటే అక్కడ పోలీసులు చావ గొడతారు. వెళ్ళండి. నాకు మతిపోతోంది. వెళ్ళి వాణ్ణి విడిపించుకు రండి"

"వాడు చచ్చినా నీమతి పోయినా నేను వెళ్ళి విడిపించుకురాను. వదిల్తే వాళ్ళే వదుల్తారు, లేకుంటే వాడి ఖర్మ అంతే" అంటూ కండువా భుజాన వేసుకుని పొలంవేపు బయలు దేరాడు పరంధామయ్య.

కాని కడుపు కోతగదా! కొడుకును పోలీసులు తంటుంటే ఎలా తాళగలడు. కాళ్ళు సరాసరి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళాయి తనకున్న పలుకుబడితో పరంధామయ్య కొడుకుని విడిపించి తీసుకెళ్ళాడు.

* * *

రాము చదువు సన్నగిల్లింది. మొదటి సంవత్సరమంతా స్నేహితులతోషికార్లతోనేగడ్చింది. సూచాయగా యీ సంగతి తెల్సిన పరంధామయ్యగారు ఎంతో బాధపడ్డారు. చేసేది లేక రామును త్వరగా రమ్మని పాపతో ఉత్తరం రాయించాడు.

హఠాత్తుగా ఇంటినుండి కబురు రావడంచే వెంటనే దిగులుతో బయలు దేరాడు రాము.

ఒక్క తండ్రి ముఖంలో తప్ప మిగతా వాళ్ళ ముఖాల్లో ఏమీ చూడలేకపోయాడు. రాముని ప్రత్యేకంగా పొలం తీసుకెళ్లారు పరంధామయ్యగారు.

"రామూ! నీ చదువు ఎలా సాగుతుందిరా!"

"బాగానే సాగుతుంది నాన్నగారూ ఈసారి క్లాసు వస్తుందని నమ్మకముంది."

"నేను ఇచ్చిన డబ్బు సరిపోయిందా?"

"ఫర్వాలేదు సర్దుకుంటాను"

"ఇంకేమైనా కావాలా?"

"ఇప్పటికి అవసరంలేదు, కావలిస్తే ఉత్తరం రాస్తాను"

"చూడు రామూ! మనకున్న పొలంలో కొంత అమ్మి కొంత నీకు డబ్బు లిచ్చాను, నా ఆరోగ్యం సరిగా లేక కిష్టడిగొడవలతో మిగతాడబ్బు ఖర్చయిపోయింది. నువ్వు లోకజ్ఞానం తెల్సినవాడివి ఆ స్తిని అమ్మి చాలీచాలని సంపాదనతో నిన్ను చదివిస్తున్నాను. దీన్ని నువ్వు దుర్వినియోగంచేయకోకు. పాపకింకా పెళ్ళికాలేదు. అందుకోసం మనకు మిగిలిన పొలం అమ్మగా ఇంకా అప్పుకూడా చేయాల్సి వస్తుందేమో.

కిష్టిగాడు రౌడీ ఐనాడు. వాడిపై ఇక ఆశలు పెట్టుకొని లాభంలేదు. శ్రద్ధగా చదువుకొని ఇంటి పరిస్థితుల కనుగుణంగా ప్రయోజకుడివి కావటం మంచిది. అదే నాకు సంతోషం." అని బోధించారు పరంధామయ్యగారు.

రాముకి కొంతగాకున్నా కొంత అర్థమయింది. బహుశః ఇది తన అక్రమ పోకడలు తెల్సే తండ్రి అలా అన్నారని భావించాడు. కాలేజీకి తిరి వచ్చిన రాముకు ఏమీ బోధపడటం లేదు. చదువ లని పుస్తకాలు ముందేసుకొంటాడు. కాని ఒక్క ముక్కా బుర్రకెక్కదు. తన ఆలోచనలకు తల తోకా ఉండదు. పుస్తకాలు మూసి పడుకొంటాడు తండ్రి చెప్పిన మాటలు పదేపదే గుర్తుకువస్తాయి కాని నిర్మలని వదులుకోలేదు.

మనిషి చెడిపోవడం ఎంతో సులభం. రా

కథ పూర్తిగా అదేమాదిరయింది. ఫస్టుక్లాసులో రావడం అటుంచి కనీసం పాసయినా కాలేదు.

పరీక్షలో ఫేలయిన రాముకి ఇంటికి వెళ్ళాలని పించలేదు. అతడికి తెల్సు తలిదండ్రులు అష్ట కష్టాలు పడ్తూ ఎట్లా డబ్బు పంపిందీ. అదంతా ఎట్లా బూడిదలో పోసిన పన్నీరయిందీ.

ఆవేదనల నుంచి 'రిలీఫ్' పొందే కోసం సాయంత్రం పార్కుకి వెళ్ళాడు. అనుకోకుండా నిర్మల ఎదురైంది కాసేపు కూచుని కబుర్లు చెప్పుకొన్నారు.

"రామూ! నాన్నగారు నా పెళ్ళి నిశ్చయం చేయ బోతున్నారు. ఎవరో ఇంజనీరట వరుడు. పెళ్ళి అయిన తర్వాతగూడా నన్ను చదివిస్తారట. మరి నీకు ఇష్టమేనా?"

రాము చెవులు గింగురుమన్నాయి. తలపై ఎవరో సుత్తితో బాదినట్లనిపించింది ఒక్క క్షణంలో తన చుట్టూ భూమి గుండ్రంగా తిరుగుతోంది. ఎన్నో ఆలోచన్లు! అప్రయత్నంగా కళ్ళవెంట నీళ్ళు వచ్చాయి.

"రామూ! యీ పెళ్ళి నాకు సనేమీ యిష్టం లేదు. మనం విడిపోవద్దు అసలు మనల్ని ఎవరూ విడదీయలేరు. అని నిర్మల అంటే ఎంతబాగుండేది అని వాపోయాడు.

"ఏం రామూ! నీకిష్టంలేదా యేం? అరె! ఆ కన్నీళ్ళెందుకు?" అంది నిర్మల అతడి అంత రాళ్లో జరిగే ఘర్షణ గుర్తించక.

"అబ్బే! ఎందుకు యిష్టంలేదు? జీవితంలో పెళ్ళిదినం ఒక అమూల్యదినం. అటువంటి రోజు నీకు త్వరలో వస్తున్నదంటే నేను బాధ పడ్తానా? ఇవి సంతోషపు అశ్రుజలాలు" అన్నాడు రాము నిర్జీవమైన నవ్వునవ్వుతూ.

బస్సువరకు నిర్మలనుపంపి తను హాస్టల్‌వేపు దారిపట్టాడు. బస్సుల రాకపోకలు. రిక్షాలుచేసే గణగణలు రాము ఇవేమీ గుర్తించేస్థితిలోలేడు. ఇంత పెద్దనగరంలో ఎవరిదారి వారిది. ఒక్క క్షణం ఆలస్యమయితే కొంపలు ముంచుకుపోతు న్నట్టు పరిగెత్తుతుంటారు. అంతా క్రమశిక్షణకు బద్ధులేమో. గతించింది తిరిగిరాదేమో! అంతా 'కీ' ఇస్తే పరుగెత్తే ఆటబొమ్మలమాదిరి. ఎక్కడచూసిన జనం కిక్కిరిసి పోతున్నది. బస్సుల్లో చోటు దొర కదు. దారివెంట నడుస్తుంటే ఒకరిని ఒకరుతన్ను కుంటూ వెళ్తారు. కావాలంటే ఒక 'సారీ' మొహాన విసిరివెళ్తారు. ఎంతోతొందర! అర్థంకాని తొందర!! టిక్కట్లకోసం సినిమాహాళ్ళలో కొట్టుకు చస్తారు. సినిమా చూడకుంటే కాలం ఆగి పోతుందేమో అన్నట్లు! ఇటువంటి వాతావరణం గల సిటీలో రాము ఆవేదన ఎవడిక్కావాలి?!

కళ్ళు బయర్లు కమ్మి ఎడారిగుండా శూన్యంలోకి నడుస్తున్నట్లు రాము హాస్టల్ వేపు నడుస్తున్నాడు. ఆ రాత్రి భోజనం చేయలేదు. నిద్దరాలేదురాముకు.

...... తెల్లవార్తూనే 'ఫాదర్ సీరియస్' స్టార్టు ఇమీడియట్లీ' అని టెలిగ్రాం వచ్చింది. అసలే మతి చలించిన రాముకు ఈ టెలిగ్రాం ఇంకా షాక్ యిచ్చింది. గబగబా ప్రయాణమైనాడు.

మంచంపై క్లిష్టపరిస్థితుల్లో వున్న తండ్రిని చూసేసరికి రాముకి ఎక్కడలేని దుఃఖం ముంచుకు వచ్చింది. అతడికి తెల్సు తండ్రి పడ్డ అవస్థలు. ఉన్న ఆస్తినంతా అమ్మి తనకోసమే ఖర్చుచేశాడు. చివరికి తన జబ్బు నయం చేయించుకొనేందుకు చిల్లిగవ్వయినా లేదు. ఉన్న యిల్లు అమ్మి తండ్రిని బాగు చేయించుకొందామంటే ఈ ఘడియలో కొనేవాడెవ్వడు? అథవా అమ్మినా తామంతా ఎక్కడుండాలి?

ఇంట్లోంచి తల్లి ఏడ్పులు సన్నగా వినపిస్తు న్నాయి. పాపం ఆవిడ ఆవేదనకి అవధుల్లేవు. రాత్రింబవళ్ళు పరంధామయ్య గారికి సేవలు చేస్తూనే శుష్కించిపోయింది. రాముకు ఏంజేయాలో తోచక తండ్రి మంచందగ్గరే ఉండిపోయాడు.

ఇంట్లోకి వస్తున్న పాపని రాము గుర్తుపట్టలేక పోయాడు. ఎంతో మారిపోయింది పాప! కిష్టు ఏ రెండు మూడు రోజులకో ఓ సారి ఇంటికి వస్తుం టాడు. స్ట్రయికుల సమయాల్లో స్కూలునుంచి తీసి వేసినప్పటినుంచి మళ్ళీ ఏ స్కూల్లోగూడా చేర్చుకో లేదు.

పాప తెచ్చి డబ్బు తల్లిచేతుల్లో పెట్టింది. దాంట్లో నుంచి డాక్టరుకివ్వాలి, మందులు కొనాలి. కిరాణా కొట్టతనికివ్వాలి, చాకలికివ్వాలి...! పాపకు క్లర్కు ఉద్యోగం దొరక్కముందు అయిన అప్పులు తీర్చాలి. ఇంకా ... ఇంకా ... బోలెడు ఖర్చు లుంటాయి! పాపం రాజ్యలక్ష్మమ్మగారు. ఆస్థితిని కలలో గూడా ఊహించలేదు.

మధుపాయి



ఫొటో : 'లవర్ ఆఫ్ వీనస్'

పాప ఉద్యోగం చేస్తున్న సంగతి తెల్సినవారు ఎంతెంతో దుఃఖించారు.

తన అసహాయ బ్రతుక్కి నిష్కృతి లేదను కొన్నాడు. కిష్టికి ఇవన్నీ తెల్సినా ఏమీ పట్టించుకోడు. అతడి భవిష్యత్తు అతనికే తెలీదు. వీధుల వెంట తిరగడం తప్ప వేరే ఉద్యోగం లేదు.

* * *

బయట వర్షం జోరుగా కురుస్తున్నది. మేఘాలు గర్జిస్తున్నవి. జగత్తు యావత్తూ ఒకేసారి భగ్గుమంటున్నదా అన్నంత మెరుపులు గాలి ఇళ్ళను కదిల్చేస్తున్నది, చెట్లను పెరికేస్తున్నది.

...పాత యిల్లు. ముందు భాగం పై కప్పు కొంత భాగం పడిపోయి, వర్షపు జల్లులు గదిలో కొస్తున్నాయి. పరంధామయ్యగారికి వణుకు పట్టింది. తను ఎక్కువ కాలం యిక అట్టే బ్రతకలేనని ఆయనకు తెల్సు. రాముని దగ్గరకు పిల్చుకొన్నారు. కిష్టిగూడ ఆ వర్షంలో ఎక్కణ్ణుంచో వచ్చేశాడు. పాప, రాజ్యలక్ష్మమ్మ పక్కనే ఉన్నారు. కిష్టిగూడా దగ్గరగా వచ్చేశాడు. అందర్నీ చూస్తున్న పరంధామయ్యగారి వదనం వికసించింది. కాని అంతలో రంగుమారింది. కళ్ళు చెమర్చాయి. ఏ వొక్కరినీ ఉద్ధరించలేకపోయానే అనే అతని బాధ.

"చూడు నాయనా! రామూ! నేను పడాల్సిన బాధలన్నీ పడ్డాను. మిమ్మల్ని దారిలో పెట్టడానికి ఎంతో తాపత్రయ పడ్డాను. కాని మీరు సన్మార్గం చేపట్టలేక పోయారు. ఇపుడు మీ బ్రతుకులు దారం తెగిన గాలిపటాలయ్యాయి. ఎలా జీవిస్తారనే నా బాధ. కృష్ణుడు స్కూలుఫైనలైనా పూర్తిచేస్తే బాగుండేది. వాడి భవిష్యత్తు దేవుడికే తెలియాలి. నువ్వయినా బాగు పడితే వీళ్ళకు బాధలు తప్పేవి. ఇదంతా నా ఖర్మ. నా బ్రతుకింత నిష్ప్రయోజనంగా అంత మవుతుందని కలలోగూడా అనుకోలేదు. కిష్టి విషయంలో తలిదండ్రులుగా మా అభిలాషలకు పూర్తిగా విరుద్ధంగా తయారయాడు వాడు. ఇక వాడి భవిష్యత్తు నీ చేతుల్లోనే ఉంచుతున్నాను. నువ్వే వాడిని మనిషిగా తయారుచెయ్యాలి. వాడు సమర్థుడయ్యి జీవితాన్నెదుర్కోగలగాలి. నేనింకా బ్రతకడం కల్ల మీరు మీ కాళ్ళపై నిలబడడం నేర్చుకోవాలి అన్నారు పరంధామయ్యగారు రాము నుద్దేశించి.

"అమ్మా పాపా! చూడమ్మా నీకుఏదీ చేకూర్చలేక పోయాను. కనీసం ఆ నాలుగక్షింతలైనా పడితే నాకెంతో తృప్తిగా వుండేది. కాని దౌర్భాగ్యుణ్ణి. పైగా ఆడకూతురుతో కష్టంచేయించుకు తింటున్న పిచ్చిణ్ణి.

ఒకందుకు నేను సంతోషిస్తున్నాను తల్లీ! నువ్వు జీవిత పరమార్థాన్ని గ్రహించావు. నీకున్న కొద్ది చదువును కష్టాలో వినియోగించుకునేంత ప్రయోజకురాలవయ్యావు"

ఏం రాజ్యం పాపకు చదువు వద్దూవద్దూ అని! అంటిని! ఇప్పుడు ఎవరు రక్షించారు కుటుంబాన్ని ఆడపిల్లకు చదువెందుకు అని అంటిని! ఇప్పుడు తెల్సిందా? కూతుళ్ళో కొడుకులో ఉద్ధరించేది?"

# ఆసక్తిగొలిపే అద్భుతాలు

## పొట్టిలోనూ మరీ....!

ఇంగ్లండులోని కంబర్‌వెల్‌లో లూసీ వార్నర్ అనే ఆమె తన 81వ ఏట 1821లో సమాధి చెయ్యబడింది. ఆమె ఎత్తు 2 అడుగుల 8 అంగుళాలు మాత్రమే. ఆమె నడిపిన పాఠశాలలో విద్యార్థులు, విద్యార్థినులు - అందరూ ఆమెకన్నా పొడవేనట!

## మరుగుజ్జు పాట్లు!

లండన్ మహానగరంలో 18వ శతాబ్దంలో జోసెఫ్ బొరులావ్‌స్కీ అనే పోలిష్ జాతీయుడొకడు నివసిస్తూండేవాడు. 22 ఏళ్ళ వయస్సులో అతని పొడవు 28 అంగుళాలు మాత్రం. అయితే అతని భార్యామణి మటుకు సామాన్యమైన పొడుగుండేది.

బొరులావ్‌స్కీ ఎప్పుడైనా తన భార్యతో పోట్లాడటం తటస్థిస్తే అతని కోపతాపం చల్లారే దాకా, ఆమె అతడిని తీసుకెళ్ళి బీరువాపై నిలబెట్టేదట!

## 16 కిలోల పండు!

పరిమాణం దృష్ట్యా పుచ్చకాయ కన్నా పెద్దపండు మరోటి లేదు. పుచ్చకాయ ఆఫ్రికాలోని కలహారీ ఎడారిలో పుట్టింది. కలహారీ ఎడారిలో సహజసిద్ధంగా పెరిగే పుచ్చకాయ



పరిమాణంలో టెన్నిస్ బంతి అంత ఉంది. 250 గ్రాములుమాత్రమే బరువుంటుంది. కాగా, సాగుచేసే పుచ్చకాయ బరువు ఒక్కొక్కమారు 16 కిలోగ్రాముల దాకా వుంటుంది!


## చతుర్భుజ పగటిచుక్క!

18వ శతాబ్దంలో లండన్‌లో మేరీయంగ్ అనే పగటిచుక్క వుండేది. ఆమె తన చోర కళానైపుణ్యంతో ఆనాటి లండన్ జేబుదొంగల నాయకురాలై, జెన్నీ డైవర్ పేరున విశేషమైన పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంది.

జేబులు కత్తిరించడంలో ఆమెకు రెండు చేతులు చాలక మరో జత కృత్రిమ హస్తాల నుపయోగించేదట! చర్చికి టిప్‌టాప్‌గా, ఎత్తు జేబులతో వచ్చే యువతు లిద్దరి మధ్య జెన్నీ చేరి, తన నకిలీ చేతులు రెండింటినీ ఒళ్ళో పెట్టుకుని శుద్ధ అమాయకురాలివలె కూర్చునేది. ఆమె అసలు చేతులు మంచి నిపుణంగా యిద్దరు యువతుల జేబులూ కొల్లగొట్టేవట. పట్టుబడి, టైబర్నులో ఉరితియ్యబడే వరకూ ఆమె వెలిగించిన భోగ విలాస జీవితాన్ని గురించి ఆ రోజుల్లో కట్టుకథలుగా చెప్పుకునేవారట!

## తాటి ప్రమాణం!

సోవియట్ యూనియన్‌లోని గొలోవింకా గ్రామంలో వొలోద్యా త్కాచెంకో అనే 12 ఏళ్ల బాలుడున్నాడు. అతని ఎత్తు 1 మీటరు 87 సెంటీ మీటర్లు! అ బా‌‌‌ ధరించే దుస్తులు



పెద్దవాళ్ళ దుస్తులతో సమానంగా ఉంటాయి. అతను ధరించే బూటు సైజు నంబరు 10! వొలోద్యా బాస్కెట్‌బాల్ క్రీడలో మంచి నిపుణుడు. స్కూల్లోకెల్ల అత్యుత్తమ విద్యార్థుల్లో వొలోద్యా ఒకడు.

## పందెం ప్రభావం!

పందెం గెలుచుకోటానికి మనిషి ఎంతటి సాహసానికైనా ఒడికడుతుంటాడు. 14 వేల పౌనులు పందెం కాసి, 1776 జూలైలో ఒక వ్యక్తి కసాయివాళ్ళ రేసు తొట్టెలో దేమ్సు నదిని యిటునుండి అటుప్రక్కకు సురక్షితంగా దాటాడట! ఇది పందెం ప్రభావంకాక మరేమిటి?

—'రాజేష్'

## రంగస్థలి

# నాటకంలో ముందు తెర ప్రయోజనం

కొర్రపాటి గంగాధరరావు

[ఈ వ్యాసకర్త ప్రముఖ నాటక రచయిత ఆయన నాటక రంగానికి చెందిన వివిధాంశములపై రచించిన వ్యాసములలో ఇది తొలి వ్యాసం. మేము ప్రచురించు వ్యాసములు ఔత్సాహిక నటులకు ఉపయుక్తంగా ఉంటాయనీ, వారి ఆదరాన్ని పొందగలవనీ భావిస్తున్నాం —సం]

### మనవి:

తెలుగు ఎమెచ్యూర్ నాటకాన్నింకా ఏ ఏ విధంగా వృద్ధి చేసుకోగలం? అని చాలామంది ప్రశ్నించుకొంటూ వుంటారు. కృషి ఎంతో జరుగుతున్న మాట నిజమే. అయినా చిన్న చిన్న విషయాల్లో మనం ఎంతో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ వుంటాం.

పరి నాటక ప్రదర్శనలు జరగటం కొత్త నాటకాలు రావటం కొత్త నటకులు వేదిలోకి రావటం వరకూ ఎంతో అభివృద్ధి కనబడుతోంది. ఎంతో ఉత్సాహం పురికిపోతోంది. ఈ ఉత్సాహం యిప్పుడు మరింత శాస్త్రీయ దృక్పథంతో జరగాల్సి వుంది.

మనకు థియేటర్లు లేవనీ, థియేటర్లు వుంటేగానీ మన నాటకరంగం అభివృద్ధి చెందదనీ బాలా మంది వాదిస్తారు. వీరు థియేటర్ అంతా హాలు రంగస్థలం అని మాత్రం అనుకుంటారు. గాని థియేటర్ అంటే.

1. హాలు 2. రంగస్థలం దానిలో కావాల్సిన రకరకాల ఆధునిక పరికరాలు. సెట్లు, లైట్లు ప్రదర్శనకు పనికివచ్చే అన్నిరకాల వనిముట్లు. 3. వీటికి అనుబంధంగా ఒక దర్శక నిర్మాత నటీ నటవర్గం.

ఇన్ని కలిసి కట్టుగా పనిచేస్తేనే థియేటర్ అవుతుంది. గవర్నమెంట్ నేదొకచోట చక్కని ప్రేక్షకా గారం నైతి కట్టించి యివ్వవచ్చు. కాని థియేటర్లు అన్ని వూళ్ళల్లోనూ గవర్నమెంటు నిర్వహించలేదు. సంచరించే థియేటర్లుకూడా - ఒకే చోట పనిచేసే థియేటర్ లాగ అన్ని సర్వాంగ సుందరంగా నిర్వహించలేవు గనక అదిసమైన థియేటర్ అనిపించుకోదు.

ఇప్పుడిప్పుడు అన్ని చోట్లలో ఏదోఒక రకంగా హాలు రంగస్థలాలు ఏర్పడుతున్నాయి.

రంగస్థలం దానికి కావల్సిన పరికరాలు మనకు అసలు లేవని చెప్పవచ్చు. ఉన్న వాటిని వాడుకోవటం గూడా మనలో చాలా మందికి తెలియదు.

వీటికి అనుబంధంగాని, విడిగాగాని మన సమాజాలు కలిసికట్టుగా పనిచేయటంలేదు ఉత్సాహం ఒహూసుతుల వరకే వుంటోంది. కొద్ది సమాజాల వరకే కావాల్సిన సహాంగులు సేకరించుకుంటున్నాయి.

ప్రదర్శనలో అనేక చిన్న విషయాలలో మనం క్రమపద్ధతి విడనాడి నిర్లక్ష్యం వహిస్తున్నాం.

ఈ వ్యాసాలు కళాభిమానుల ఆదరం పొందితే మనం ఎన్ని రకాలుగా థియేటర్ను అభివృద్ధిచేసుకోవచ్చో గమనిస్తే, అందరం కళను అభివృద్ధి చేసుకున్నవాళ్ళం అవుతాం.

ఈ వ్యాసాలలో నేను కొన్ని కొత్త పద్ధతులు స్వానుభవాలు చెప్పగలను. కాని చాలా వరకు చాలామంది యెరిగివున్నవే కావటం సహజం. అవి యివి కలిసేవస్తాయి గనుక ఉత్సాహం వున్నవారు జాగ్రత్తగా చదివి- ఆచరణలోకి తెస్తారనే ఆశిస్తున్నాను. నటులు, పోటీల నిర్వాహకులు, జడ్జీలు వీటిని అనుసరించినప్పుడే వీటి ప్రయోజనం. ఈ విషయాల మీదకు కళాభిమానుల దృష్టి మరలించటమే నా లక్ష్యం.

### ముందు తెర

మన నాటక రంగస్థలం మీద అన్నీ పోయినా యింకా ముందుతెర మాత్రం మిగిలి వుంది. ఈ మధ్య ఒక నాటకంలో నాటక ప్రారంభానికి-అంతానికీ మాత్రం ముందుతెర వుపయోగించారు. మధ్య రంగాల మార్పులకు ముందుతెర వాడలేదు. వెనుక వున్న తెర ఒక దర్బారు. అదే పాత్రలను బట్టి ఆకాశంగా, ఉద్యానవనంగా, దర్బారుగా, మారినట్లే మనం అనుకోవాలి.

"ఈ ముందు తెర మాత్రం ఎందు కుండాలి? దాన్ని తీసేసి దీన్ని వీధి నాటకం ఎందుకు అనగూడదు." అన్న ప్రశ్న నాకు మిగిలిపోయింది. ఆ ఆదే నటకులకు ఈ ప్రశ్న రానేలేదు. ఈనాడు సంపూర్ణ నాటక పతనానికి ఈ ముందుతెర అడ్డం వస్తోంది. బాలామందికి ముందుతెర నాటకప్రారంభానికి సూచనఅనీ, రంగాల ప్రారంభానికి సూచన అనీ-తెలుసు. నాటకాన్ని కొన్ని రంగాలుగా విభజిస్తున్నారు గనుక - ఆ విభజన సూచిస్తుంది ఈ ముందుతెర. దీని అవసరం ఏమిటంటే చాలా మంది అభిప్రాయంలో వెనరంగంలో మార్పులు చేయటంకోసం అనీ ఆ వెనకచేసే మార్పులు ముందున్న ప్రేక్షకులకు కనిపించకుండా చేస్తుంది ముందుతెర అని చాలామంది అభిప్రాయం.

కాని వెనకరోజుల్లో ఈ సీనరీ మార్పులన్నీ ముందుతెర వాలకుండానే జరిగిపోయేవి. అరణ్యం తెర లేచి దర్బారుతెర కనిపించేది.

పూర్వపు మంచినాటక ప్రదర్శనల్లో ముందుతెర నాటక మొదట్లోనూ- చివరనా వుపయోగించేవారు. ఈ రోజుల్లో ఇతర రాష్ట్రాలలో లైట్లు ఆర్పి వెలిగించే లోపల సీనరీమార్చి నాటకం నడిపేస్తున్నారు ముందుతెర ఉపయోగించకుండా.

ఇంతగా పట్టుకుని వేళ్ళాడుతున్న ముందుతెర ప్రాముఖ్యం ఏమిటి? ఏదో తప్పనిసరి కారణం లేకపోతే సర్వసంగ పరిత్యాగం చేసిన మన పౌరాణిక నాటక రంగస్థలం ఈ ముందుతెర నిదివరకే వదిలేసేది. దీని ప్రయోజనాల్లో మొదట కనిపించేది రంగస్థలాచ్ఛాదనకాని దీని ప్రయోజనం కేవలం నాటక ప్రారంభాన్ని సూచించటమే గాదు. దానికే అయితే ఒక గంట కొట్టి పాత్రలు ప్రవేశించవచ్చు. ముందుతెర తొలగగానే ప్రేక్షకుడు ఏదో నాటకాన్ని తిలకించే ఆసక్తితో రసానుభూతికి

(మిగతా 48 వ పేజీలో)

---

సమాధానం చెప్పలేక రాజ్యలక్ష్మమ్మ భోరున ఏడ్చింది.

"చూడు రాజ్యం! గడచిన దానికి చింతించి ప్రయోజనంలేదు. పాపను ఒక ఇంటిదాన్ని చేసే బాధ్యత మీపై వదలాల్సి వస్తున్నది. ఇదే నా ఆఖరి కోరిక." అంటూ హఠాత్తుగా వచ్చిన దగ్గు తెరను తట్టుకోలేక మంచంలో పడిపోయారు.

అదే పరంధామయ్యగారిని శాశ్వతంగా నిద్ర పుచ్చింది. తల్లితోబాటు రామూ, కిష్టూ ఎంతెంతో ఏడ్చారు. ఎవరు వింటారా ఏడుపుల్ని? అన్నీ ఉరుముల్లో మెరుపుల్లో కల్సిపోయాయి.

పాప అసలు ఏడవడంలేదు. నిర్లిప్తంగా మంచంచుట్టూ ఏడుస్తున్నవాళ్ళను చూస్తోంది.

తండ్రిపై అంతులేని మమత. ఆయన వెళ్ళిపోవడంతో పాప పూర్తిగా దుఃఖంలో మునిగిపోయింది. ఆ దుఃఖం, కన్నీళ్ళవరకే ప్రకటితమౌతూ లేదు ఆవిడ మనస్సులో అణువణువూ శోకిస్తోంది.

బయటకు మాత్రం గంభీరంగా నిశ్చలంగా కనిపిస్తోంది. ఆవిడ మస్తిష్కంలో తండ్రి జీవితం వేదాంత పోకడలు గల ఆలోచనల్ని రేకెత్తిస్తోంది. ఆ మౌనంలో ఎన్నో నిట్టూర్పులు!

ఆ నిట్టూర్పులు ఎవరికి వినిపిస్తాయి తనకు తప్ప? వాటి అర్థాలు ఎవరికి బోధపడతాయి తన తండ్రికి తప్ప?

★